విలీన గ్రామాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే సత్యనారాయణ

8వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ యాదగిరి సునీల్ రావు

కార్పొరేషన్, నవంబర్ 8: నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 8వ డివిజన్‌లో రూ.29 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అల్గునూర్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, విలీన గ్రామాల డివిజన్లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అల్గునూర్ వంతెనపై రెండు వైపులా చక్కటి లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని, అంబేద్కర్ విగ్రహం హైలాండ్‌ను కూడా సుందరీకరణ చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారదారవీందర్, డీఈ ఓం ప్రకాశ్, డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మల్లారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

సైదాపూర్, నవంబర్ 8: వెన్నంపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి మల్లారెడ్డి ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పరామర్శించారు. మల్లారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డిని ఓదార్చారు. లస్మన్నపల్లిలో దాసరి వెంకమ్మ మృతిచెందగా, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండలకేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాత్రికేయుడిని పరామర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెలిమెల రాజేశ్వర్‌రెడ్డి, నాయకుడు చాడ ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ కాయిత రాములు, పరుకాల నారాయణ, బత్తుల లక్ష్మీనారాయణ, నారాయణ, నర్సింగ్, గొల్లపల్లి శ్రీనివాస్, మాదం స్వామియాదవ్, వెంకటరెడ్డి, సంపత్‌రెడ్డి, కొమురయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు
''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All
CHANGE OF NAME
★ I,Kesireddy Narsareddy S/o. Bhoomaiah (Old Name) H.No. 12-79, Rudrangi Village & Mandal, Rajanna Sircilla Dist. My Surname and My Father Name changed to KESHIREDDY NARSAREDDY S/o. KESHIREDDY BHUMAIAH (New Name)
NTK-00000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

రాంనగర్, నవంబర్ 8: మహిళలు, విద్యార్థినులు, యువతులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత సూచించారు. శుక్రవారం రాంనగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో మహిళల రక్షణ కోసం ఉమెన్ సేఫ్టీవింగ్ తీసుకుంటున్న చర్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి షీ టీం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఎలాంటి బెదిరింపులకు భయపడొద్దని సూచించారు. విద్యార్థినులకు గర్ల్స్ చైల్డ్ ప్రొటెక్షన్, ఇంటర్నెట్ వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డయల్ 100 ప్రాముఖ్యత, ఆపద సమయంలో ఉమెన్స్ సేఫ్టీవింగ్ రూపొందించిన టీ సేఫ్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు పోలీస్‌లను సంప్రదించాలని, షీ టీం సేవలు ఎల్లప్పుడూ బాధితులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ టి. విజయమణి, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

•కలెక్టర్ పమేలా సత్పతి • ఆచంపల్లిలో శుక్రవారం సభకు హాజరు

గంగాధర: ఆచంపల్లిలో గర్భిణులకు సీమంతం చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

గంగాధర, నవంబర్ 8: పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మండలంలోని ఆచంపల్లిలో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ఆరోగ్య మహిళా, పోషకాహారం గురించి మహిళలకు వివరించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీడబ్ల్యూవో సరస్వతి, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఎంహెచ్‌వో రమేశ్‌బాబు, సీడీపీవో కస్తూరి, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వినయ్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చివరి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: రైతులు పండించిన చివరి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం కరీంనగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని తీగలగుట్టపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో కరీంనగర్ సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, డైరెక్టర్లు మూల రవీందర్ రెడ్డి, గంట శంకరయ్య, కాశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచులు మల్లయ్య, మూల కృష్ణారెడ్డి, మూల ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వేణు, పెంచాల రాజయ్య, బేతి సుధాకర్, నారాయణ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో 'ఏఐ-యాత్ర'పై అవగాహన సదస్సు

అవగాహన సదస్సులో పాల్గొన్న నిర్వాహకులు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో స్వేచ్ఛ ఆర్గనైజేషన్, టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఏఐ - యాత్ర'పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ అవగాహన శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్సుకు సంబంధం లేకుండా టెక్నికల్‌గా ఏఐ నాలెడ్జిని ప్రతి రంగం వారు ఉపయోగించుకుంటూ ఎదగాలని ఆకాంక్షించారు. టాస్క్ రీజనల్ కో-ఆర్డినేటర్ గంగాప్రసాద్ టాస్క్ చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఐఐటీ హైదరాబాద్‌లో రీసెర్చ్ స్కాలర్స్ వామన్, అఖిల్, నిఖిల్, ఆనంద్, హర్షిత పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఆహ్వానం

కోర్టుచౌరస్తా, నవంబర్ 8: కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 10న నూతన కోర్టు భవన నిర్మాణ భూమి పూజకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదేకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆహ్వాన పత్రాన్ని అందించారు. అలాగే, హైకోర్టు జడ్జి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కే లక్ష్మణ్, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు టి. వినోద్ కుమార్, బి.విజయ్ సేన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, ఇ.వి వేణుగోపాల్, పుల్ల కార్తీక్, శ్రీనివాసరావుకు ఆహ్వాన పత్రిక అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి.రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యదర్శి బీమా సాహెబ్, సీనియర్ కార్యవర్గ సభ్యుడు సుంకే దేవ కిషన్ ఉన్నారు.

'దళిత బంధు'పై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 8: దళితబంధుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. దళిత బంధు రెండో విడుత డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తి వేయకుండా దళిత వర్గాలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో దళితులకు దళితబంధు కింద కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.2 లక్షలు అదనంగా అందిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, దానిని అమలు చేయకుండా దళితులను మోసం చేశారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దంతాల ఆరోగ్యంపై అవగాహన శిబిరం

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కేకే మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో దంతాల ఆరోగ్యంపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిఫాలీ ఇవ్వాలా నేతృత్వంలో నోటి పరిశుభ్రత, దంతాల ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎండీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ డి. సజిత కళాశాల విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. శరీరం అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్ రమేశ్ బాబు, డాక్టర్ జ్యోతిలక్ష్మి, రవీందర్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్మేడ్‌లో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: దుర్మేడ్ గ్రామంలోని బుడగజంగాల కాలనీలో తూర్పాటి కనకమ్మకు చెందిన గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధమైంది. కనకమ్మ శుక్రవారం ఉదయం గుడిసెలో దేవుళ్ల చిత్రపటం వద్ద పూజలు చేసి దీపాలు వెలిగించింది. అనంతరం పనిపై బయటకు వెళ్లగా, ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని కాలిపోయింది. గుడిసెలో సామగ్రి పూర్తిగా దగ్ధమైందని కనకమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. అధికారులు స్పందించి ఆమెను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

తాహేర్ హుస్సేన్‌కు డాక్టరేట్

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8 : ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకుడు మొహమ్మద్ తాహేర్ హుస్సేన్ ప్రొఫెసర్ పీ మాణిక్య రెడ్డి పర్యవేక్షణలో 'మంథని పరివాహ ప్రాంతంలోని గోదావరి నదిలో శైవలాల వైవిధ్యం, నీటి నాణ్యత'పై పరిశోధన చేసి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ అధ్యాపకుడిని అభినందించారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ పి. నితిన్, రాజయ్య, పరీక్ష నియంత్రణ అధికారి, టి. శ్రీనివాస్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ హర్జిత్ కౌర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జమ్మికుంట, నవంబర్8: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు పట్టణ సీఐ వీ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలానికి చెందిన చుంచు రమేశ్(32), తడవేన చంద్రమొగిలి ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై డబ్బుల విషయంపై జమ్మికుంటకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో జమ్మికుంట మండలం నాగంపేట శివారులో ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ట్రాలీ, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. చుంచు రమేశ్, చంద్రమొగిలికి తీవ్ర గాయాలయ్యాయి. తలకు బలమైన గాయం కావడంతో రమేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రమొగిలిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. కాగా, బాధితుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

11న ఒగ్గు కథామహోత్సవం

కరీంనగర్ రూరల్, నవంబర్ 8: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా ఒగ్గు, బీర్ల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్తంగా ఒగ్గు కథామహోత్సవం- 2024 ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒగ్గు, బీర్ల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గరి రాజు, గౌరవాధ్యక్షుడు సాయిల్ల శివయ్య, ప్రధాన కార్యదర్శి మీస బీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మకల్ బైపాస్‌లోని టీవీ గార్డెన్‌లో ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

JUSTICE KUMARAYYA COLLEGE OF LAW
(Approved by BCI, New Delhi & Affiliated to SU, Karimnagar)
Laxmipur-Malkapur, Karimnagar. T.S - 505 451.
Contact No. 96523 12575, 96669 03449
SPOT ADMISSIONS
Register here for spot admissions into LL.M. – Alternative Dispute Resolution and LL.M. – Constitutional Law Courses.
https://lawcetadm.tsche.ac.in/spot/info/index?cc=JKLK
Last date for submitting Spot Admission Registration form in the college on or before 19-11-2024 before 12.00 Noon. Allotment List will be displayed at 5.00 on 19-11-2024. Reporting for admission at the college for spot admissions as per rules issued by TG PGLCET-2024 on 20-11-2024 before 12.00 Noon.
TG PGLCET-2024 qualified candidates are requested to attend with all original certificates.
Dt.09.11.2024 KARIMNAGAR
Sd/- PRINCIPAL

హుజూరాబాద్‌కు చేరుకున్న మాలల మహా పాదయాత్ర

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 8: దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో గత నెల 25న భద్రాచలంలో చేపట్టిన మాలల మహా పాదయాత్ర శుక్రవారం రాత్రి హుజూరాబాద్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు హుజూరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, నాయకులు సొల్లు బాబు, పాక సతీశ్, పుష్పలత, దయాకర్, సొల్లు మహేందర్, విజయ్, నర్సింగ్, బత్తుల సమ్మయ్య, పోతుల సంజీవ్, సదానందం పాల్గొన్నారు.



మాలల మహా పాదయాత్రలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు

అంకితభావంతో పనిచేయాలి

విద్యానగర్, నవంబర్ 8: తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జగిత్యాలలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై కరీంనగర్‌లో ఏవోగా నియమితులైన అహ్మద్‌తో పాటు, ఇదే దవాఖానలో ఫార్మసీ గ్రేడ్ వన్‌గా పని చేస్తూ ఫార్మసీ సూపర్‌వైజర్‌గా ప్రమోషన్ పొందిన ఆకుల ప్రభాకర్‌ను శుక్రవారం కరీంనగర్‌లోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో గల తన చాంబర్‌లో డీసీహెచ్ఎస్ సన్మానించారు. ఉద్యోగులు ఐక్యంగా పనిచేస్తూ దవాఖానకు పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు పద్మ, సాయిని నరేందర్, ఏవో నజీముల్లా ఖాన్, భీమ్ రావు, ప్రవీణ్, రమాదేవి, ముప్పాకర్, అశ్విన్, నర్సింగ్ సూపరింటెండెంట్ సరిత తదితరులు పాల్గొన్నారు.

ఏవో, ఫార్మసీ సూపర్‌వైజర్‌ను సన్మానిస్తున్న వైద్యాధికారులు

జల్సాలకు బానిసై..

- ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు చోరీలు
- ఐదుగురు యువకుల అరెస్ట్
- 39 ట్రాక్టర్ బ్యాటరీలు, 25 హైడ్రాలిక్ పట్టీలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ వెంకటరమణ

గన్నేరువరం, నవంబర్ 8: వారంతా ఇంటర్మీడియట్ విద్యార్థులు. వ్యసనాలకు బానిసయ్యారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు గానూ ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీల చోరీ మార్గాన్ని ఎంచుకున్నారు. పొద్దంతా ఒక కారును అద్దెకు తీసుకుని సమీప గ్రామాల్లో ఆరుబయట ఉండే ట్రాక్టర్లను గుర్తించి.. రాత్రి వేళలో ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు చోరీ చేసి.. వచ్చిన డబ్బులతో ఎంజాయ్ చేసేవారు. స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. గన్నేరువరం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రామడుగు మండలం వెదిరకు చెందిన సత్తు ప్రవీణ్‌తోపాటు నలుగురు మైనర్లు జల్సాలకు అలవాటుపడ్డారు. ఈజీగా దొంగతనం చేయవచ్చని పథకం ప్రకారం కారు కిరాయికి తీసుకొని ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు దొంగతనం చేసేవారు. గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకులకొండాపూర్‌లో 16ట్రాక్టర్ల బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు చోరీకి గురైనట్లు ఫిర్యాదులు రావడంతో ఎస్ఐ తాండ నరేశ్ కేసు దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాలు ఆధారంగా నిందితులను పట్టుకున్నామని ఏసీపీ తెలిపారు. వారి నుంచి సుమారు రూ.5.20లక్షల విలువైన 39బ్యాటరీలు, 25హైడ్రాలిక్ పట్టీలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

'సంఘీభావం వ్యక్తం చేస్తే సస్పెండ్ చేస్తారా?'

కమాన్‌చౌరస్తా, నవంబర్ 8 : ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఇథనాల్ రసాయన కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తున్న ప్రజలకు సంఘీభావం వ్యక్తం చేసిన నిర్మల్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ఆరేపల్లి విజయకుమార్‌ను సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని టీజేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంటనే విజయ్‌కుమార్ సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు సైతం తెలంగాణ ప్రజల్లో భాగమనే విషయం పాలకులు గ్రహించాలని సూచించారు.

ప్రభుత్వ దవాఖాన ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

రాంనగర్, నవంబర్ 8: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దవాఖాన ఆవరణలోని కొవిడ్ సెంటర్ ఎదుట వృద్ధుడు అచేతనంగా పడి ఉండడం గమనించి హాస్పిటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులను విచారించగా, మృతుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభ్యం కాకపోవడంతో మార్చురీలో భద్రపరిచారు. సదరు వ్యక్తి సుమారు 70 సంవత్సరాల వయసు కలిగి ఉండి తెల్ల చుక్కలు కలిగిన షర్టు ధరించాడని, ఎడమ కాలుకు గాయమై ఉందని, సంబంధీకులు ఎవరైనా ఉంటే టూ టౌన్ పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

కరాటే పోటీల్లో అల్ఫోర్స్ విద్యార్థిని ప్రతిభ

రామడుగు, నవంబర్ 8: గోపాల్‌రావుపేటలోని అల్ఫోర్స్ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కె.శ్రీవైష్ణవి ఇటీవల పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-17 బాలికల ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా. వి.నరేందర్ రెడ్డి శ్రీవైష్ణవికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరంలో చెత్త పేరుకుపోకుండా చూడాలి

నగరంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

కార్పొరేషన్, నవంబర్ 8: నగరంలో ఎక్కడ కూడా చెత్త పేరుకుపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు చెత్త తొలగించే విషయంలో దృష్టి పెట్టాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలో పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం నగరంలో సాగుతున్న కులగణన సర్వేను తనిఖీ చేశారు. ఎస్ఆర్ఆర్ కళాశాల సమీపంలో నూతన కోర్టు భవన నిర్మాణంలో భాగంగా చేపట్టిన స్థల చదును పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుల గణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి స్టిక్కరింగ్ చేయాలని సూచించారు. ప్రజల్లో సర్వే విషయంలో ఉన్న అనుమానాలు తొలగించి అవగాహన కల్పించాలన్నారు. పూర్తిస్థాయిలో సర్వేను విజయవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్

మానకొండూర్, నవంబర్ 8: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి వెంకటేశ్ సూచించారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయమూర్తి వెంకటేశ్ ముఖ్యఅతిథిగా హాజరై న్యాయపరమైన అంశాలు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రధానంగా బ్రూణ హత్యలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ టీ మహేశ్, మానకొండూర్ సీఐ కే లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ కే రాజేశ్వర్‌రావు, ఎంఈవో మధుసూదనాచారి, కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వప్న, అధ్యాపకులు టీ రమేశ్, ఏ రమేశ్‌బాబు, రమణ, రాజ్‌కుమార్, విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగ